ప్రభుత్వ భూమిపై అక్రమార్కుడి కన్ను

- కంటైనర్, ప్రహరీతో పదేపదే కబ్జాకు యత్నం
- రాత్రికి రాత్రే సర్కారు స్థలంలో నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

సర్వేనంబర్ 120/6లోని ప్రభుత్వ భూమిలో కంటైనర్ వేసి చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసిన దృశ్యం

దుండిగల్, డిసెంబర్ 23: గండిమైసమ్మ-దుండిగల్ మండలంలో భూ బకాసురులు రెచ్చిపోతున్నారు. కోట్లాది విలేవచేసే ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ.. అధికారులకు సవాల్ విసురుతున్నారు. తాసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ తతంగం నడుస్తున్నా.. అధికారులు, సిబ్బంది ఆక్రమణలను నిలువరించకపోవడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఓ గ్రామస్థాయి అధికారి అండదండలతోనే ప్రభుత్వ భూములు కనుమరుగతువున్నాయనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

రూ.కోటి విలువ చేసే 500గజాల స్థలం కబ్జా..

డీ.పోచంపల్లి గ్రామపరిధి సర్వేనంబర్120/6లో రెండు, మూడు రోజులుగా రూ.కోటికి పైగా విలువచేసే ప్రభుత్వభూమిని ఓ వ్యక్తి ఆక్రమించి, సదరు స్థలంలో కంటైనర్ ఏర్పాటు చేసి.. చుట్టూ కడీలు పాతి జాలీతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడు. జిల్లా తెలంగాణ భవన్ ముందు ఉన్న ఖాళీ స్థలం చుట్టూ అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో సదరు భూ బకాసురుడు ఇదివరకే ఓసారి ఇలా ప్రభుత్వభూమిని చెరబట్టేందుకు యత్నించగా.. అధికారులు అడ్డుకున్నారు. తిరిగి మళ్లీ రెండు, మూడు రోజులుగా ఖాళీ స్థలంలో కంటైనర్ వేసి, చుట్టూ ఫెన్సింగ్ వేయడం చర్చనీయంశంగా మారింది. తన వద్ద ఉన్న 120/1 సర్వే పత్రాలు చూపుతూ సర్వే నం.120/6లో కబ్జా చేసినట్లు అధికారులు పేర్కొంటున్నా.. నిర్మాణాలను తొలగించకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం...

సర్వేనంబర్ 120/6లో ఓ వ్యక్తి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు తనదృష్టికి వచ్చింది. సదరు స్థలం వివాదం కోర్టు పరిధిలో ఉన్నది. గతంలోనే కబ్జాకు యత్నించగా తాము అడ్డుకున్నాం. అక్రమ నిర్మాణాలను తొలగించి.. క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించాం. ఇటీవల మళ్లీ ఆ స్థలాన్ని కబ్జా చేసినట్లు తేలింది. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కేసులు నమోదు చేస్తాం.

- మతిన్, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తాసీల్దార్

కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 23: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ.10,71,500ల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర మాట్లాడుతూ... అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం నుంచి ఆర్థిన సాయం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

అల్లాపూర్, డిసెంబర్ 23: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బోయిన్‌పల్లి డివిజన్ పరిధి హస్మత్‌పేట్ బడే మసీద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం పోలీసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు దోహదపడుతాయని తెలిపారు. మసీదులో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలను ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, హరినాథ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న ఆలిండియా క్రాఫ్ట్ మేళాలో భాగంగా సందర్శకులకు ప్రత్యేక ఆహ్లాదాన్ని అందించేందుకు నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా సోమవారం డాక్టర్ సాయి జీవన బృందంచే భరతనాట్య నృత్య ప్రదర్శనలు, త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ గురువులు ఇందిరా పరశురాం శిష్యుల కథక్ నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. *- కొండాపూర్, డిసెంబర్ 23*

సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావాలి

జేఎన్‌టీయూ విద్యార్థులకు ఇంటర్మ్‌షిప్ సర్టిఫికెట్లను ప్రదానం చేసిన హెచ్‌సీయూ ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు

మాదాపూర్, డిసెంబర్ 23: జేఎన్‌టీయూ విద్యార్థులు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ లాంటి ఎన్‌జీఓ సంస్థలు ఇంటర్మ్‌షిప్ చేయడం అభినందనీయమని హెచ్‌సీయూ తెలుగు ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ (యూసీఎంహెచ్), బీబీఏ విద్యార్థులు ఇంటర్మ్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు గోకుల్ ప్లాట్‌లోని డ్రీం ఫర్ గుడ్ సొసైటీలో సోమవారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ సంద్ర, జీడిమెట్ల సీఐ మల్లేశ్ తదితరులు

దుండిగల్, డిసెంబర్ 23: విద్యార్థులు చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర సూచించారు. తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్(ట్రపసా), ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. గాజులరామారంలోని ఎస్‌జీ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారం కాలనీ మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్, మండల విద్యాధికారి జెమిని కుమారి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారని తెలిపారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షుడు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

కబ్జాలో ప్రభుత్వ భూమి.. పట్టించుకోరా..?

గాజుల రామారం సర్కిల్ కార్యాలయం ముందు భగత్‌సింగ్ నగర్ వాసుల ధర్నా..!

దుండిగల్, డిసెంబర్ 23: గాజుల రామారం సర్కిల్, చింతల్(128) డివిజన్ పరిధి, భగత్‌సింగ్ నగర్, దోభీఘాట్‌లోని ప్రభుత్వ భూమిలో కొందరు భూ కబ్జాదారులు రింగ్‌గా ఏర్పడి కబ్జాలకు పాల్పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని భగత్‌సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగత్‌సింగ్ నగర్‌లోని దోభీఘాట్‌కు చెందిన స్థలంలో కొన్ని రోజులుగా స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ 16 ఇండ్లను నిర్మించారన్నారు. ఒక్కొక్క ఇంటికి రూ.50 లక్షల చొప్పున వసూలు చేస్తూ అమాయకులకు అంటగడుతున్నారని పేర్కొన్నారు. భూ కబ్జాలను అడ్డుకోవాలంటూ అటు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు, ఇటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సంబంధిత అధికారులకు ఇందులో ఎంత ముట్టిందో తెలుపాలని డిమాండ్ చేశారు. కండ్ల ముందర కబ్జాలు కనబడుతున్నా ఎందుకు అడ్డుకోలేక పోతున్నారో తెలుపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంలోని ఆంతర్యమేమిటన్నారు. కబ్జాదారులకు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు కలుగజేసుకుని విచారణ జరుపాలని కోరారు. అనంతరం, సర్కిల్ డీసీకి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం

మియాపూర్, డిసెంబర్ 23: ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడ ఇంద్రహిల్స్ స్నేహ మోడల్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగరావు, సతీశ్‌రావు, రాజు, మమత, శామ్యూల్, హారీస్, ఇజ్రాయిల్, స్నేహ రాజ్, నిఖితారాజ్ పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లోని క్రిస్తు ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ డానియల్ ఆధ్వర్యంలో సిమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సబీహాబేగం ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. *- అల్లాపూర్, డిసెంబర్ 23*

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జడ్సీ అపూర్వచౌహాన్

ప్రజావాణికి.. 27 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 23: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 16 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అపూర్వచౌహాన్ తెలిపారు. సోమవారం జోన్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 11 ఫిర్యాదులు, ఇంజినీరింగ్ విభాగానికి 3, శానిటేషన్ విభాగానికి 1, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, సీపీ గణపతి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

జంట సర్కిళ్ల కార్యాలయంలో..

కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 11 ఫిర్యాదులు వచ్చాయి. మూసాపేట సర్కిల్ కార్యాలయంలో 9 ఫిర్యాదులు రాగా.. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 3 ఫిర్యాదులు, ఎల్అక్ట్రికల్ విభాగానికి 1 ఫిర్యాదు, శానిటేషన్ విభాగానికి 1 ఫిర్యాదు, యూసీడీ విభాగానికి 1 ఫిర్యాదు, ఇంజినీరింగ్ విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చాయి. కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో 2 ఫిర్యాదులు రాగా.. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 1, శానిటేషన్ విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చాయి. ఆయా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. చర్యలు తీసుకుంటామని డీసీలు వంశీకృష్ణ, గంగాధర్ తెలిపారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, డిసెంబర్ 23: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ భాగ్యలక్ష్మి కాలనీ ఫీడర్ పరిధిలోని 33/11 కేవీ జీడిమెట్ల సబ్ స్టేషన్-4లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని జీడిమెట్ల ఏఈ పి.ప్రసన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భాగ్యలక్ష్మి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

స్కూల్ అభివృద్ధి కోసం ప్రైవేట్ సంస్థల ముందుకు వచ్చేందుకు అంగీకరించిన పత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23: కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌తో పాటు కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వాటర్ ట్యాంకుల నిర్మాణాలను కూల్చివేతలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ట్యాంకుల స్థలంలో నూతనంగా ఆటస్థలంతో పాటు ఇతర మౌలిక వసతుల నిర్మాణం కోసం కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చాయని, దీని కోసం నిరూపయోగంగా వాటర్‌ట్యాంకులను తొలగించాల్సి వచ్చిందని స్కూల్ అధ్యాపకులు ఎమ్మెల్యేకు వివరణ ఇచ్చారు. దీంతో విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్ని రాజకీయాలు చేసిన సహించేది లేదని, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్‌యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, చింతల రవీందర్‌యాదవ్, సన్న రవి నాయకులు ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సోమవారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. *- జీడిమెట్ల, డిసెంబర్ 23*

ముగ్గుల పోటీలు.. బహుమతులు ప్రదానం

మాదాపూర్/శేరిలింగంపల్లి, డిసెంబర్ 23: కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లోని కొమిరెశెట్టి ఫౌండేషన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో 35 కాలనీల్లోని మహిళలతో పాటు సీఆర్ ఫౌండేషన్‌లో స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించామని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముగ్గుల పోటీల గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, ట్రెజరర్ చెన్నకేశవులు ఉన్నారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

వివేక్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 23: భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా పనులు చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ముత్యపాగ శ్రీనివాస్, కార్యదర్శి అనిల్‌కుమార్, రవీందర్, వెంకట్, శ్రీనివాస్, దాసు, కాలనీ వాసులు ఉన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

అల్లాపూర్, డిసెంబర్ 23: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని ఫతేనగర్ పండాల సతీశ్‌గౌడ్ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధి హెచ్‌పీ రోడ్డు గాయత్రినగర్‌లో రూ.40లక్షల వ్యయంతో జరుగుతన్న సీసీరోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే హెచ్‌పీ రోడ్డు మంచినీటి పైపులైన్ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు తాజాగా సీసీరోడ్డు నిర్మాణ పనులు కూడా పూర్తికావడంతో దాదాపుగా 90శాతం పనులు పూర్తయ్యాయని.. పెండింగ్ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, తూము నారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

మియాపూర్, డిసెంబర్ 23: మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పేర్కొన్నారు. దెబ్బతిన్న పాత లైన్ల స్థానంలో కొత్త ఏర్పాటు చేయాలని సూచించారు. హనుమాన్‌నగర్, వివేకానందనగర్ కాలనీల్లో సీవరేజీ లైన్ల మరమ్మతులతో పాటు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఏఈ నిఖిల్, మేనేజర్ ప్రియాంక, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి సోమవారం పరిశీలించారు. నర్సింహ, ఎర్రన్న, వెంకటయ్య, ఖాసీం, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.